నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023
WARANGAL HANUMAKONDA
పేజీలు PAGES : 16




పేదలకు సైతం ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ ఆరోగ్య తెలంగాణ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఎంజీఎం వైద్యశాలలో రూ. 10.6కోట్లతో అందుబాటులోకి తెచ్చిన అత్యాధునిక ఎంఆర్ఐ యంత్రాన్ని, ప్రత్యేక టైప్ వన్ డయాబెటిక్ క్లినిక్‌ను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి ప్రజలకు పెద్దదిక్కయిన ఎంజీఎంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే అన్ని సౌకర్యాలు కల్పించిందని గుర్తుచేశారు. వరంగల్‌ను హెల్త్‌హబ్‌గా మార్చేందుకు సీఎం కేసీఆర్ రూ. 1200కోట్లతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మిస్తున్నారని చెప్పారు.

- వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 7

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ఎంజీఎంహెచ్‌లో రూ. 10.6కోట్లతో అత్యాధునిక ఎంఆర్ఐ స్కాన్ యంత్రం, ప్రత్యేక టైప్ వన్ డయాబెటిక్ క్లినిక్ ప్రారంభోత్సవం
- పాల్గొన్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నరేందర్

# ఆరోగ్య తెలంగాణే లక్ష్యం

కార్పొరేట్‌ను మించి ప్రభుత్వ వైద్యసేవలు

మధ్య పేజీలో



ఎంజీఎంలో అత్యాధునిక ఎంఆర్ఐ స్కాన్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దయాకర్‌రావు, బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నరేందర్

## బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాల దిమ్మ తిరగాలి

- కాంగ్రెస్ నాయకులకు నిద్ర లేని రాత్రులే..
- నర్సంపేటకే అత్యధిక నిధులు, పైలట్ ప్రాజెక్టులు : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- 9న మంత్రి కేటీఆర్ తొర్రూరు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు
- తాము చేసిన పనులను చెప్పుకునే ధైర్యం మాజీ ఎమ్మెల్యేలకు ఉందా? : ఎమ్మెల్యే పెద్ది
- వట్టివాగుపై చెక్ డ్యామ్ కమ్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన

12



ధర్మసాగర్ : పెద్దపెండ్యాల గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

## కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

- వారిని నమ్మితే నట్టేట మునుగుడే..
- ఆ పార్టీ తెలంగాణ ఇవ్వలేదు.. మనమే కొట్లాడి సాధించుకున్నాం..
- ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి.. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి
- ధర్మసాగర్ మండలంలో కార్యకర్తలతో సమావేశం

10



హసన్‌పర్తి : జయగిరిలో యాదవులు బహూకరించిన మేకపిల్లతో ఎమ్మెల్యే అరూరి

## నియోజకవర్గ అభివృద్ధికి అనునిత్యం కృషి

- పనిచేసే ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నుకోవాలి : ఎమ్మెల్యే అరూరి రమేశ్
- రూ.51.12 కోట్లతో పలు ప్రగతి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే అరూరికే మా మద్దతు
- రోళ్లకల్ గ్రామ గౌడ కులస్తుల ఏకగ్రీవ తీర్మానం

12

## గుడిసెవాసుల సంబురాలు

- నన్నపునేనికి ఘన స్వాగతం
- అర్హులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ
- హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే నరేందర్
- హర్షం వ్యక్తం చేస్తున్న గిరిప్రసాద్‌నగర్ వాసులు

3



లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్



హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

## రేపు పరకాలకు మంత్రి కేటీఆర్

- మున్సిపాలిటీలో రూ.114కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి హెలిప్యాడ్, ఆర్డీవో, తహసీల్దార్ ఆఫీసుల పరిశీలన
- ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

12